ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

విజయనగరం

## విజయనగరం పట్టణం



విజయనగరం పట్టణంలో ముచ్చెరువు గట్టు దగ్గర విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న 200 పేద కుటుంబాలుకు, ఒక్కొక్క కుటుంబానికి రూ.250/-లు విలువ చేసే నిత్యావసర వస్తువులు పంపిణీ చెయ్యటం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, ప్రధానకార్యదర్శి జెఏవిఆర్ కె ఈశ్వరరావు, రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము, జిల్లా కార్యదర్శులు సిహెచ్.క్రిష్ణంనాయుడు, ప్రసాదరావు, కుసుమన్న, ఉమామహేశ్వర రావు, పతివాడ త్రినాథ్, రాష్ట్ర కౌన్సలర్ కె.శ్రీనివాసరావు,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజారావు, పూర్వ గౌరవాధ్యక్షులు ఏ.శివవర్మ,పూర్వ సహాధ్యక్షురాలు జి.నిర్మల, యుటియఫ్ నాయకులు తిరుపతినాయుడు, యన్.శ్రీనివాసరావు, ఆళ్ల రాము, కెజివి స్వామి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారులి

## విజయనగరం జిల్లా శాఖ



యుటియఫ్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న ప్రజాశక్తి సంస్థ, విజయనగరంలో పనిచేయుచున్న 25 మంది మిత్రులకు 20,000 రూపాయలతో నిత్యవసర సరుకులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి. సూర్య నారాయణ, జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, జెఏవిఆర్ కె ఈశ్వరరావు, రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము, జిల్లా కార్యదర్శులు క్రిష్ణంనాయుడు, ప్రసాదరావు, ఉమామహేశ్వరరావు, కుసుమన్న, త్రినాథ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజారావు మరియు ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

## బొండపల్లి



లాక్డౌన్ నేపథ్యంలో బొండపల్లి మండలం కొండకిండాము గ్రామంలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న అరటికట్ల చక్రపాణి వ్యక్తిగతంగా రూ.30,500/-లు వెచ్చించి తను పనిచేస్తున్న కొండకిండాం గ్రామంలో 200 పేద కుటుంబాలకు మార్చి 27న స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి నిత్యావసర వస్తువులతో కూడిన కిట్ లను పంపిణీ చేసారు. అనంతరం గ్రామం లో యువత తో కలసి వీధుల్లో బ్లీచింగ్ జల్లి వైరస్ నివారణకు మందులు పిచికారి చేయించారు.

## మెంటాడ



యుటియఫ్ జిల్లా శాఖ అందించిన స్ఫూర్తి మెంటాడ శాఖ నిన్న చేసిన కార్యాచరణతో కలిగిన ఆత్మ సంతృప్తితో నేడు కూడా 600 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దాసరి భాను మూర్తి తనవంతు సహాయంగా రూ.2000/-లు ఇచ్చి ఆద్యంతం మండుటెండలో మండల ఉపాధ్యాయులతో కలిసి సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## బిరసాడవలస



బిరసాడవలసలో 50 గిరిజన కుటుంబాలకు, 10 గం. ఇప్పలవలసలో 50 కుటుంబాలకు, 11 గంటలకు కొండ లింగాల వలస పంచాయతీ పరిధిలో 13 మధుర గ్రామాలలోని 400 కుటుంబాలకు, మధ్యాహ్నం 12 గంటలకు తాటిపూడి వలసలో 50 గిరిజన కుటుంబాలకు కు, 1గంటకు కూనెరులో 50 గిరిజన కుటుంబాలకు, 2 గంటలకు ఉద్దంగి లో 50 కుటుంబాలకు కు మొత్తం 600 బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా గిరిజన కుటుంబాలకు ఈ నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి డిఎఎస్ఎన్ రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు చప్పా సన్యాసులు, పంట్ల లక్ష్మణ, మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఆదాడ సూరిబాబు, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు దుర్గా వెంకట రావు, ఏ సతీష్, టి.రాజారావు, ఎం పెంటన్నదొర మరియు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్ బి కాంతారావు పాల్గొన్నారు.

**రామభద్రపురం**



యుటియఫ్ రామభద్రపురం మండల శాఖ ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ లేని కుటుంబాలకు పారిశుధ్య కార్మికులకు 8 రకాలైన సామాగ్రిని మొత్తం 50 కుటుంబాలకు అందచేయడం జరిగింది పోలీసు సిబ్బందికి పండ్లు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయ గౌరి,ప్రసన్న కుమార్,జిల్లా కార్యదర్శి కేశవరావు,మండల ప్రధాన కార్యదర్శి శంకరరావు , మండల అధ్యక్షులు చంటి,కార్యవర్గ సభ్యులు లక్ష్మణ, వెంకటరావు పాల్గొన్నారు.

**గజపతినగరం**



గజపతినగరంలో కరోనా లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన బాధితుల సహాయ కార్యక్రమం యుటియఫ్ ఆధ్వర్యంలో ఈరోజు గజపతినగరం ఎన్ జిఒ హోమ్ నందు గజపతినగరం సిఐగారి చేతులమీదగా ప్రారంభించడం జరిగింది. సిఐ విద్యాసాగర రావు మాట్లాడుతూ కష్టకాలంలో సహాయం అందిస్తున్న యుటియఫ్ ను మరియు ఆర్థిక సహకారం అందించిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగిందిలి

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన యుటియఫ్ రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగా గజపతినగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా కోశాధికారి భాస్కరరావు మాట్లాడుతూ దత్తిరాజేరు మరియు గజపతినగరం ఉపాధ్యాయుల సుమారు 55 వేల రూపాయల ఆర్థిక సహకారంతో ఉపాధి కోల్పోయిన కార్మికులకు నిత్యావసర వస్తువులు, పారిశుధ్య కార్మికులకు శానిటైజర్స్ మరియు మాస్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముందుగా ఎన్‌జిఒ హోమ్ నందు లాక్ డౌన్ వలన ఉపాధి కోల్పోయిన 73 రిక్షా కార్మిక కుటుంబాలకు, అనంతరం బోడసింగిపేటలో గుడారాలు వేసుకుని నివసిస్తున్న 32పేద కుటుంబాలకు, అలాగే బోడసింగి పేటలో మరో 25 పేద కుటుంబాలు వారికి సుమారు 350 రూపాయలు విలువగల 12 నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గజపతినగరంలో పనిచేసే సుమారు 40 మంది పారిశుధ్య కార్మికులకు శానిటైజర్స్ మరియు మాస్కులు పంపిణీ చేయడం జరిగింది.

గజపతినగరం మార్కెట్లో పళ్ళు, కూరగాయలు తదితర వస్తువులు అమ్మే వర్తకులకు (సుమారు 80 మందికి )మాస్కులు పంపిణీ చేయడంజరిగింది.

అత్యవసర సేవలైన పోలీస్ సిబ్బందికి మాస్కులు, శానిటైజర్స్, 20 కేజీల పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.

అత్యవసర సేవలైన వైద్య సిబ్బందికి 20 కేజీల పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. రెండు సచివాలయాల సిబ్బందికి మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గజపతినగరం ఎస్ఐ సన్యాసినాయుడు, గడసాం స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ శ్రీమతి వి నాగమణి, యుటియఫ్ నాయకులు పి.రాంప్రసాద్, కె.అప్పారావు, జి.పైడిరాజు, సత్యనారాయణ, సుబుద్ధి, శ్రీను, రవికుమార్, చంద్రరావు, తారక్, ఏ.రవి, పి.లక్ష్మణ, పి.ఈశ్వరరావు, బంగారురాజు, తదితరులు సీఐటీయూ నాయకులు పి. అప్పారావు, బి.కాంతారావు, డాక్టర్ పద్మ, డాక్టర్ దివ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బోడసింగిపేట**



గజపతినగరం బోడసింగిపేటలో గుడారాలు వేసుకుని నివసిస్తున్న 32పేద కుటుంబాలకు, అలాగే బోడసింగి పేటలో మరో 25 పేద కుటుంబాలు (మొత్తం 57 కుటుంబాలు) వారికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఏవిఆర్ కె ఈశ్వరరావు చేతులమీదుగా సుమారు 350 రూపాయలు విలువగల 12నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భాస్కరరావు, గడసాం స్కూల్ కాంప్లెక్స్ చైర్ పర్సన్ శ్రీమతి వి నాగమణి, యుటియఫ్ నాయకులు పి.రాంప్రసాద్, కె.అప్పారావు, జి.పైడిరాజు, సత్య నారాయణ, సుబుద్ధి, శ్రీను, రవికుమార్, చంద్రరావు, తారక్, ఏ.రవి, పి.లక్ష్మణ, పి.ఈశ్వరరావు, బంగారురాజు, తదితరులు సిఐటియు నాయకులు పి.అప్పారావు, బి.కాంతారావు, డాక్టర్ పద్మ, డాక్టర్ దివ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మక్కువ**



యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో మక్కువ గ్రామంలో గల 50 అతి నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు అందచేయడం జరిగింది. అలాగే పోలీసులకి 20 కేజీల పండ్లు, కూరగాయల వ్యాపారులకు మాస్క్ లు అందచేయడమైనది.

ఈ కార్యక్రమం యుటియఫ్ జిల్లా కార్యదర్శి యం.శంకర రావు ఆధ్వర్యంలో జరిగింది. అలాగే మండల అధ్యక్షుల యం. సోమన్నదొర, మిగిలిన కార్యవర్గ సభ్యులు పాల్గొని ఎంఇఓ గారిచే ప్రారంబించి, ఇంటి ఇంటికి వెళ్లి సరుకులు అందచేయటం జరిగింది.

**బొబ్బిలి**



బొబ్బిలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ. కరోనా లాక్‌డౌన్ సందర్భంగా ఇళ్లకే పరిమితమై ఉపాధి కోల్పోయిన దినసరి వేతన కూలీలకు కాస్త చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో బొబ్బిలి యుటియఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బొబ్బిలి మునిసిపల్ పరిధిలో గల నిరుపేద గిరిజన గ్రామమైన రామన్నదొర వలసలో ఏప్రిల్ 9న నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఇదివరకే అనేక విద్యా సంబంధ కార్యక్రమాలలో యుటియఫ్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని, రాష్ట్ర నాయకులు శ్రీమతి కె.విజయ గౌరి ఆధ్వర్యంలో అనేక చర్యలు చేపట్టడం జరిగింది.

పేదలకు కాస్త చేయూతనిచ్చే కార్యక్రమంలో భాగంగా నేడు చేపట్టిన ఈ పంపిణీకి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బొబ్బిలి మునిసిపల్ కమీషనర్ యం.యం.నాయుడు కూడా యుటియఫ్ తలపెట్టిన కార్యక్రమానికి కితాబిచ్చారు.

ఈ కార్యక్రమం ఆద్యంతం వ్యక్తుల మధ్య సామాజిక దూరం పాటిస్తూ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. గ్రామస్తులకు కరోనా వ్యాధి పై అవగాహన కల్పించి, వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పడాల భారతమ్మ, కొర్లాపు రామారావు, అంగన్వాడి కార్యకర్త పద్మ, వలంటీర్ విష్ణు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర నాయకులు విజయ గౌరి,ప్రసన్న కుమార్, మరియు బొబ్బిలి పట్టణ యుటియఫ్ టీమ్, టివి భాస్కరరావు, చిట్టిబాబు, ఆనేం శ్రీనివాసరావు, పి.సత్యానారాయణ, జి.రామ మోహన్, పి. శారదా రాణి, పి. త్రినాధ, యం. జయరాజు, ఎస్. చక్రి నాయుడు, కె.సత్యనారాయణ, పి.వి.ఎస్.మూర్తి, ఏ.రమేష్, పి.శ్రీనివాస్, యం. పకీరు నాయుడు,కె. మసుందర్, కె. జాషువా, జి.సూరిబాబు, యం.రాధాకృష్ణ, లుపాల్గొన్నారు.

**కొమరాడ**



కొమరాడ మండలంలోని సీసాడ వలస గ్రామం లో కొమరాడ మండల యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో 50 గిరిజన నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు యస్ మురళీమోహన్ రావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా ప్రభలి పోతోందనీ, దీనికి తగినజాగ్రత్తలు ఇళ్లలో ఉండటం, సామాజిక దూరం పాటించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి సాధారణ నియమాలు పాటించాలని, సామాజిక స్పృహ కలిగిన మా సంఘం ఇలాంటి తరుణంలో ఉపాధ్యాయుల నుంచి సేకరించిన విరాళాలతో పార్వతీపురం డివిజన్ లో సుమారు 500 నిరుపేద కుటుంబాలకు పై సరుకులు పంపిణీచేస్తున్నామనీ తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శులు యన్. శ్రీనివాసరావు, కె.మురళీ కె.భాస్కరరావు, కొమరాడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.బి.రాయుడు, జి.హేమసుందర్, గౌరవాధ్యక్షులు పి.వి.జి.రాజు, కోశాధికారి శంకరనారాయణ, జిల్లా కౌన్సిలర్లు పి.రాజారావు, డి.తిరుపతి, టి.శ్రీనివాసరావు, ఎస్. సీతారామ్, నీలకంఠు, పి.మురళీకృష్ణ, సిఐటియు నాయకులు కె. సాంబమూర్తి పాల్గొన్నారు.

## గరివిడి



యుటియఫ్ గరివిడి మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా సందర్భంగా విధించిన లాక్ డౌన్‌లో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రిక్షా కాలనీ, వైఎస్ ఆర్ కాలనీ, బంగారమ్మ కాలనీ లలో మొదటి విడతగా 100 కుటుంబాలకు ఒక్కొక్కరికి 250/- విలువ చేసే నిత్యావసర సరుకుల ప్యాకెట్‌లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గరివిడి ఎస్ఐ కృష్ణప్రసాద్, గరివిడి యంపిడిఒ భాస్కర రావు, యంఇఒ పి.రామారావు, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్రపట్నాయక్, యూటీఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏ సత్యశ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ మిరియాల కృష్ణారావు, రాజారావు, బంగార్రాజు, భూపతి, సూరి శ్రీను, రఘునాధారాజు, జి.పద్మావతి, కనకేస్వరరావు, ఎమ్.శంకర్రావు, ఎల్.వి.జగన్నాధరావు, జి.రాము, త్రినాధ్, రమణ, కె సత్యం, ఎమ్.వి.రమణమూర్తి, ఎ.చక్రపాణి, బి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యుటియఫ్ **గరివిడి** మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా లాక్ డౌన్ సందర్భంగా ఉపాధి కోల్పోయిన నిరుపేద 85 ఎస్.టి.కుటుంబాలకు ఇతాంవలస,చిన ఐతాంవల్స గ్రామాలలో నిత్యావసర సరుకుల కిట్ లను పంపిణీ చేయడమైనది. తొలుత యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాసు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.కృష్ణా రావు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి అయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.

ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు సూరి శ్రీనివాసరావు, బి.రాజశేఖర్, బి.బంగార్రాజు, ఎ.కనకేశ్వరరావు, ఎం.రఘునాధ రాజు, డి.భూపతి, గొర్లె పద్మావతి, డి.సతీష్, చక్రపాణి, ఇతంవలస పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.కామేశ్వరరావు, గ్రామ వాలంటీర్లు, మాజీ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## జామి



ఏప్రిల్ 10న జామి మండలం ఎంపీపీ స్కూల్ నెయ్యల వీధిలో ఉదయం 8 గంటలకు యుటిఎఫ్ జామి మండల శాఖ ఆధ్వర్యంలో కరోనా మూలంగా ఉపాధి కోల్పోయినటువంటి 150 పేద కుటుంబాలకు 26000/- రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెఏవిఆర్ కె ఈశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ దేముడు బాబు, ప్రధాన కార్యదర్శి, సిహెచ్ తిరుపతి నాయుడు, కోశాధికారి పి అప్పలరాజు, జిల్లా కౌన్సిలర్‌లు ఆళ్ళ రాము, ఎం తాత నాయుడు, కొల్లి సూర్యనారాయణ, యుటిఎఫ్ సభ్యులు కన్నాంబ, అడివమ్మ, ఆర్ సుబ్బలక్ష్మి, సిహెచ్ విజయ కుమారి, ఉమాదేవి, శోభారాణి, రఘు, జనార్ధన్ రావు, వాసు, రాజు, చంద్ర రావు, భాస్కర్ రావు, మురళి, అయ్యప్ప, సూర్యారావు, పి.లక్ష్మణ,వి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత లాక్డౌన్ పొడిగించిన కారణంగా యుటిఎఫ్ జామి మండల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న ఉదయం 8-30 గంటలకు జామి యల్లారమ్మ గుడి దగ్గర నివసిస్తున్న 50 పేద కుటుంబాలకు మరియు మాధవరాయ మెట్ట దగ్గర నివసిస్తూ రేషన్ కార్డు లేని 50 పేద కుటుంబాలకి మొత్తం 100 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జెఏవిఆర్ కె ఈశ్వరరావు, జామి మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఆర్ దేముడు బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ తిరుపతి నాయుడు, కోశాధికారి అప్పలరాజు జిల్లా కౌన్సిలర్స్ కె. సూర్యనారాయణ, ఎం. తాతం నాయుడు, యుటిఎఫ్ సభ్యులు బి చంద్రరావు, రాజు, వాసు, శంకర్, మురళి, శోభారాణి, అడివమ్మ, సి హెచ్ కె వి కుమారి, ఆర్ సుబ్బ లక్ష్మి, లక్ష్మణ్ రావు, పి సూర్యారావు, అయ్యప్ప, వి.భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం



ఏప్రిల్ 10న పార్వతీపురంలో **ఆశాజ్యోతి** అనాధ ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

ఏప్రిల్ 10న పార్వతీపురంలో **జ్యోతి** ఆశ్రమం దగ్గర డేరాలు లో నివసిస్తున్న పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.

ఏప్రిల్ 10న **గరుగుబిల్లి** మండలం కోటవానివలస గ్రామంలో నిరుపేద 52 కటుంబాలకు 250 రూపాయలు విలువ చేసే 8 రకాల వస్తువులు సరఫరా చేసిన చేయడం జరిగింది.

## పార్వతీపురం



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పార్వతీపురం డివిజన్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు వరకు కొనసాగిన సహాయ కార్యక్రమాలు కొమరాడ మండలం పెద్ద వలసలో ప్రారంభించి గరుగుబిల్లి మండలంలోని కోటవాని వలస జుట్టు ఆశ్రమంలో, పరిసర ప్రాంతాలలోని గుడారాల్లో ఉన్నవారికి, పార్వతీపురం మండలం లోని కొత్తవలస, రావికోన, ఆర్కే బట్టి వలస, రంగాల గూడ లలోని సుమారు 300 మంది గిరిజన, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీమోహన్ జిల్లా కార్యదర్శులు యన్.శ్రీనివాసరావు, కె.మురళి, కె.భాస్కరరావు మరియు కొమరాడ, పార్వతీపురం, గరుగుబిల్లి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. మరల కొమరాడ, పార్వతీపురం మండలా లోని కొన్ని ప్రాంతాలు మరియు పారిశుధ్య కార్మికులకు కలిపి మొత్తం 550 కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.

పోలీస్ శాఖ వారికి వారి సేవలు గుర్తించి వారందరికీ కూడా పండ్లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన అందరు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు

## కొత్తవలస



ఎంపీపీఎస్ కాటకాపల్లి ప్రధానోపాధ్యాయులు (యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు) జి.పార్వతి తమ పాఠశాలలో చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులు 47 మందికి రూ.7000/- విలువ గల ఒక్కొక్కరికి 5 కేజీల బియ్యం, 1కేజీ ఉల్లిపాయలు, 1కేజీ బంగాళా దుంపలు పంపిణీ చేసారు.

ఏప్రిల్ 13న ఉపాధి కోల్పోయిన గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు సరఫరా కొమరాడ మండలం పిల్లిగుడ్డి, లక్ష్మీపేట, కంబవలస గ్రామాల 110 కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.

## బాడంగి



విజయనగరం జిల్లా బాడంగి మండల యూటిఎఫ్ శాఖ తరుపున కోడూరు, బాడంగి, ఎరుకుల పాకలులో ఉన్న 100 మంది నిరు పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాడంగి ఎస్సై సురేంద్ర నాయుడు పాల్గొని వీటిని అందించారు.ఈ కార్యక్రమంలో బాడంగి మండల శాఖ జిల్లా ఇంచార్జ్ యామలి స్వామినాయుడు,కె.అచ్చుత రావు, జి.జీవరత్నం, ఎన్ వెంకటరమణ, కె.కృష్ణ మూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు జి.ప్రకాష్ పాల్గొన్నారు.

## సీతానగరం



యుటియఫ్ సీతానగరం మండల శాఖ ఆధ్వర్యంలో సీతానగరం గ్రామంలో 100 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు, అరటిపళ్ళు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి కె. విజయగౌరీ, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీ ప్రసన్న, మండల విద్యశాఖాధికారి జి.సురిదేముడు గారు, మండల అధ్యక్షులు పి.శ్రీనివాస రావు, అలాగే ఉపాధ్యాయులు గోవింద్,రాము,వెంకటరమణ, వరప్రసాద్, పోలి నాయుడు, ప్రసాద్, శ్రీనులు పాల్గొన్నారు. నేటి కార్యక్రమానికి సహకరించిన అందరికీ మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు.

**బొబ్బిలి**



ఏప్రిల్ 11న బొబ్బిలిలోని శ్రీ వేణుగోపాల స్వామి గుడి ఎదురుగా 105 మంది పారిశుద్ధ్య కార్మికులకు 200/- విలువ జేసే నిత్యావసర సరుకులను యుటియఫ్ బొబ్బిలి మండల శాఖ వారి ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర మహిళా నాయకులు కె.విజయ గౌరి, రాష్ట్ర కౌన్సిలర్ వి.ప్రసన్నకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వై స్వామినాయుడు, జిల్లా నాయకులు పి. మధుసూదన రావు, జిల్లా కార్యదర్శి యం.కేశవరావు, జిల్లా నాయకులు పల్లా సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు సత్యం నాయుడు జివిస్ శంకరరావు, నాయకులు మురళి, పట్టణ శాఖ జియస్ చిట్టిబాబు, బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు బి రమేష్, సహ అధ్యక్షులు జి వెంకటరావు, సీపీస్ సబ్ కమిటీ కన్వీనర్ యన్. మురళి, ప్రధాన కార్యదర్శి పకీరునాయుడు, జిల్లా కౌన్సెలర్లు ఎం వేణుగోపాలరావు, యన్.రమేష్ మరియు సిఐటియు నాయకులు రెడ్డి వేణు, పి.శంకరరావు లు వనమిత్ర కృష్ణదాసు, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి పాల్గొనడం జరిగినది.

**పార్వతిపురం డివిజన్**



లాక్ డౌన్ సమయంలో పోలీసు వారి సేవలకుగాను రెండు బాక్సు పండ్ల ను పార్వతీపురం పట్టణ సి.ఐ. ఆరంగి దాశరధి గారికి యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు యస్.మురళిమోహనరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు కె.భాస్కర్ రావు, కె.మురళి, సిఐటియు నాయకులు రెడ్డి శ్రీరామ్మూర్తి అందించడం జరిగింది.

**మెరకముడిదం**



యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో కరోనా బాధితులకు సహాయార్థం నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మెరక ముడిదాం గ్రామంలో బాసి వీధి, సీతారాంపురం, గదబ పేట, ఊటపల్లి, పులి గుమ్మి, శ్యామాయ వలస, కొమ్మని వలస, గ్రామాలలో నివాసం ఉన్న పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన రెండు వందల కుటుంబాలకు ఒక కేజీ బంగాళాదుంపలు, ఒక కేజీ టమాటో ఒక కేజీ ఉల్లిపాయలు, అరకేజీ నూనె, ఒక సబ్బు చొప్పున ఒక్కొక్క కుటుంబానికి అందజేస్తూ కరోనా నివారణ జాగ్రత్తలు పాటిస్తూ సామాజిక దూరం పాటిస్తూ, ఇంటివద్దకు తీసుకువెళ్ళి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సత్య శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎ.కుసుమన్న, మండల అధ్యక్షులు ఎం సింహాద్రి నాయుడు, మండల అధ్యక్షులు బి వెంకట రావు, కోశాధికారి ఎస్ రామారావు, కార్యదర్శులు ఎం రమేష్, బి. సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

**పార్వతీపురం డివిజన్.**



ఏప్రిల్ 13న పూజారి గూడ, కంభవలస, లక్ష్మీపేట గ్రామాలకు చెందిన 101 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి, కొమరాడ మండలం నాయకులు పాల్గొనడం జరిగింది. (పార్వతీపురం టౌన్, రూరల్, కొమరాడ, గరుగుబిల్లి మండలాలు)

కరోనా సహాయనిధికి విరాళాలు అందించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు /ఉపాధ్యాయినికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాము.

లబ్ధి పొందిన గ్రామాలు/ పేద కుటుంబాలు, పెద్ద వలస, బట్టివాని వలస, రావికోన, లోవవలస, కొత్తవలస, గంగమామంబ పురం, ఆర్కే బట్టి వలస, రంగాల గూడ, పూజారి గూడ, ముత్తురు, పెల్లి గుడ్డివలస, కంబ వలస, లక్ష్మీ పేట, ఆశా జ్యోతి ఆశ్రమం, పారిశుద్ధ్య కార్మికులు, నిరాశ్రయులైన పై రాష్ట్రం వారు.

**పాచిపెంట**



ఏప్రిల్ 13న పాచిపెంట మండలంలో 150 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమ చేయడం జరిగింది. వెళ్ళిన గ్రామాలు పద్మాపురం, ఈతమానువలస, మెట్టవలస, మూలవలస, అమ్మవలస మరియు పాచిపెంట లోకల్‌లో

ఏప్రిల్ 21న పాచిపెంట మండల యు.టి.ఎఫ్. శాఖ ఉపాధ్యాయులు, 150 నిరుపేద గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం చేపట్టటం జరిగింది.

రెండవ విడతలో 150 కుటుంబాలకు ఇచ్చిన నిత్యావసర వస్తువుల వివరాలు పంపిణీ చేయడం జరిగింది.



వెళ్ళిన గ్రామాల వివరాలు కేసరి, కొటికిపెంట, ఆలూరు, మడవలస, కోడికాళ్ళవలస, గోగాడవలస, ఎగువ శీల, దిగువ శీల, ఎగువ కొత్త వలస, దిగువ కొత్త వలస.

పాచిపెంట మండలంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మండల గౌరవ అధ్యక్షులుకె.ఆనంద్, అధ్యక్షులు పి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి. శాంతేశ్వరరావు, యం. పైడిరాజు, ఆర్. సత్య నారాయణ, యస్. అశోక్, ఎం. గణపతి., బి. పెంటయ్య, ఎం. భాస్కర్ రావు, ఎ. లక్ష్మణరావు, ఎ. గణపతి తదితరుల పాల్గొన్నారు.

**దత్తిరాజేరు**



దత్తిరాజేరు మండల శాఖ ఆధ్వర్యంలో దత్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకి జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు మరియు సీనియర్ నాయకులు శ్రీ ఆర్.రామునాయుడులు పూలమాల సమర్పించి డా.బిఆర్.అంబేద్కర్ అంబేద్కర్ 129వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక స్పృహతో పార్వతీపురం డివిజన్ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలు వివరించి, ప్రతి పార్వతీపురం డివిజన్ కార్యకర్త అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం దత్తిరాజేరు మరియు గజపతినగరం మండలశాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో దత్తి గ్రామంలో పేద, బడుగు, బలహీన వర్గాలైన 60 ఎస్‌సి మరియు ఎస్‌టి కుటుంబాలకు ఆరు రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. తర్వాత తాడెందొర వలస గ్రామంలో 30 ఎస్ టి కుటుంబాలకు ఆరు రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డివిజన్ నాయకులు కె.అప్పారావు, పి.రాంప్రసాద్, జి. వెంకటరావు, యం.చంద్రరావు, కె.వెంకటరమణ, బి.రాము, ఉపాధ్యాయులు యస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సాలూరు**



సాలూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పట్టణ పరిధిలో గుమ డాం వెళ్లే దారిలో గూడారాల్లో ఉన్న 89 నిరుపేదలకు కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ పాల్గొన్నారు. అలాగే యుటియఫ్ సేవలను అభినందిస్తూ మాటాడటం జరిగింది. సాలూరు మండల శాఖ పరిధిలో గిరి శిఖర గ్రామాలైన నారింజపాడు 86 కుటుంబాలకు, బెల్లపాక 14 కుటుంబాలకు, బొడ్డపాడు 50 కుటుంబాలకు, బి. కొత్తూరు, 09 కుటుంబాలకు, జిల్లేడు వలస, 45 కుటుంబాలకు ఇలా 204 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది.

పట్టణంలో 89 కుటుంబాలకు.. గిరి శిఖర గ్రామాల్లో 204 కుటుంబాలకు మొత్తంగా 293 కుటుంబాలకు 54,000 రూపాయలతో సహాయం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి. విజయ్ కుమార్, యుటియఫ్ జిల్లా సహధ్యక్షులు, కె.విజయ గౌరి యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఐ. రాజమణి, యుటియఫ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.జానకిరామ్, మండల అధ్యక్షులు ఏ.మన్మధరావు, మండల ప్రధాన కార్యదర్శి ఏవి రామారావు, యుటియఫ్ సీనియర్ నాయకులు,

జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్సిం హాచలం, సిహెచ్. జగదీశ్, యం. ఈశ్వరమ్మ, మండల నాయకులు సత్యనారాయణ, గణేష్, అరిసెల లక్ష్మణ, చంద్రశేఖర్ రాజు, సిఐటియు జిల్లా నాయకులు యన్ వై నాయుడు, మండల నాయకులు మర్రి శ్రీను, గిరిజన నాయకులు సీదరపు అప్పారావులు ఎన్నో వ్యయప్రయాసాలను ఎదుర్కొని గిరిశిఖర గ్రామాలకు అంత దూరం వెళ్లి వారికి నిత్యావసర వస్తువులు అందించడం ఒక్క యుటియఫ్ కార్యకర్తలకె సాధ్యమని నిరూపించిన మీ అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు.

రెండవ విడత పంపిణీ లో భాగంగా ఏప్రిల్ 18న యుటియఫ్ సాలూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో ఈ సహాయాన్ని అందించడం జరిగింది.



డెన్ సారాయి 15 కుటుంబాలకు, మర్రివలస 08 కుటుంబాలకు, రెవడి వలస 13 కుటుంబాలకు, వై రూడి 08 కుటుంబాలకు, సంపంగిపాడు 4 కుటుంబాలకు, డి రూడి 23 కుటుంబాలకు, రాంపాడు 4 కుటుంబాలకు, గాలిపాడు 5 కుటుంబాలకు, పుల్ల మామిడి 08 కుటుంబాలకు, గడబవలస 15కుటుంబాలకు, చినబారిగాం 20 కుటుంబాలకు, బట్టివలస 03 కుటుంబాలకు,

మొత్తంగా 125 కుటుంబాలకు29,000/- రూపాయలతో నిత్యావసర వస్తువులను యుటియఫ్ సాలూరు మండల శాఖ ఆధ్వర్యంలో సహాయాన్ని అందించడం జరిగింది.

యుటియఫ్ సైనికా నీకు వందనం 25 కిలోమీటర్ల ప్రయాణం... ఆ పైన 5 కిలోమీటర్లు ఎత్తైన కొండపైకి కాలి నడక అక్కడ ఉన్న గిరిశిఖర గ్రామం చూసేసరికి ఉన్న అలసటి అంతా పోయి చెప్పలేని ఆందనం...ఇది ఈరోజు సాలూరు యుటియఫ్ కార్యకర్తల మోము లో కనిపించిన అపురూప దృశ్యాలు.

**యుటియఫ్ సాలూరు మండల శాఖ ఆధ్వర్యంలో**



ఏప్రిల్ 21న 3 వ విడత సహాయ కార్యక్రమము చేపట్టడం జరిగింది. అందుకు ఎత్తైన కొండపైకి కాలి నడకన 5 కిలోమీటర్లు ప్రయాణం చేసి చేరుకున్నాం. అక్కడ ఉన్న గిరిజన గ్రామం చూసే సరికి అందరిలోనూ చెప్పలేని ఆనందం ఇది యుటియఫ్ కార్యకర్తకు మాత్రమే సాధ్యం అనేలా సాగిన ప్రయాణం, సుమారు 15 మంది యుటియఫ్ కార్యకర్తలు ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

53 కుటుంబాలకు 11,375/-రూపాయలతో నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. శిఖపరవు... వాటర్ ఫాల్స్...ఈ పేరు తెలియని వారు సాలూరు పరిసర ప్రాంతాల్లో ఉండరు ఆ ప్రాంతంలో వాటర్ ఫాల్స్ చూడటము కోసం తప్ప ఇంకో పని పెట్టుకొము ఎప్పుడూ అయితే ఈసారి అక్కడ ఉన్న గ్రామాల ప్రజల కష్టాల్లో యుటియఫ్ టీం పాలుపంచుకున్నది.

ఏప్రిల్ 28న 4వ విడత పంపిణీలో భాగంగా యుటియఫ్ సాలూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రాంతాల్లో ఉన్న నాలుగు గ్రామాల ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించడానికి యుటియఫ్ టీం ఎంతో ప్రయాసపడి వెళ్ళింది.

నిమ్మలపాడు, కోమటివలస,కొత్తూరు,శిఖపరవు, గ్రామాల్లో సుమారు 70 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. నిజంగా వారి పేదరికానికి మనం ఇచ్చేది ఏమీ కాదు చాలా చాలా తక్కువ అయితే వారు ఎంతో సంతోషంగా వాటిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు మరియు అభినందనలు.

**నెల్లిమర్ల**



లాక్ డౌన్ కారణంగా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను ఆదుకోవాలనే సామాజిక స్పృహతో యుటిఎఫ్ నెల్లిమర్ల మండల శాఖ నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 50 మంది పారిశుధ్య కార్మికులతో పాటు మొత్తం 125 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి రు.250/- విలువ చేసే నిత్యావసరాలు పంపిణీ చేయడమైనది.

పారిశుధ్య కార్మికులకు వారి విధినిర్వహణలో అత్యంత ఉపయోగకరమైన రు.5000/- విలువ చేసే 50 జతల శానిటరీ గ్లోవ్స్ కూడా నిత్యావసరాలతో పాటు అందించడమైనది.



కరోనా మహమ్మారిని నియంత్రించడానికి లాక్ డౌన్ పటిష్టంగా అమలు చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న నెల్లిమర్ల పోలీసులకు కృతజ్ఞతా పూర్వకంగా నెల్లిమర్ల మండల ప్రజల తరపున 40 కేజీల దానిమ్మ మరియు బత్తాయి పళ్ళను అందించడమైనది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ జె.రామప్పలనాయుడు మాట్లాడుతూ ఆపత్కాలంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నిరుపేదలను ఆదుకోవడం తో పాటు పారిశుధ్య కార్మికులకు అత్యవసరమైన శానిటరీ గ్లోవ్స్ కూడా అందించడం అభినందనీయమన్నారు.

నెల్లిమర్ల యస్.ఐ వి.అశోక్ కుమార్ మాట్లాడుతూ క్లిష్ట సమయంలో యుటిఎఫ్ నెల్లిమర్ల ఉపాధ్యాయులు పేదలను ఆదు కోవడం వారి సామాజిక స్పృహ కు నిదర్శనమని అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ చైర్మన్ డి.రాము, జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర పట్నాయక్ మాట్లాడుతూ యుటిఎఫ్ శాఖ జిల్లా వ్యాప్తంగా సుమారు పదిలక్షల రూపాయలకు పైగా ఉపాధ్యాయులు అందించిన విరాళాలతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలియజేశారు.

మండల విద్యాశాఖాధికారి అంబళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఎల్లప్పుడూ విద్యా బోధనతో పాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.రాజారావు, యం.రాజు మండల అధ్యక్షులు బత్తుల శ్రీను, ప్రధాన కార్యదర్శి మీసాల రామారావు, గౌరవ అధ్యక్షులు పతివాడ రామునాయుడు, కోశాధికారి మద్దిల సత్యనారాయణ, నెల్లిమర్ల జూటుమిల్లు పర్సనల్ మేనేజర్ నడిపేన సత్యం, యుటిఎఫ్ కార్యదర్శులు ఎ.మురళీకృష్ణ, జె.ఎ.జానకి, తిరుపతి రావు, కె.శ్రీనివాసరావు, చలపతిరావు, తీగల సాయిరాం పాల్గొన్నారు.

**యస్.కోట**



కరోన వలన కూలీలేని పేదలకు మనవంతు సాయంగా నిత్యావసర సరుకులు వితరణ చేయుటకు నిర్ణయించుకున్నాం. దానికి కావలసిన నగదు సభ్యులు ద్వారా సేకరించడం జరిగింది.

ఏప్రిల్ 21న ఉదయం 7.00 గంటలకు రేగపుణ్యగిరి లో 45 పేదల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది.

ఉదయం 8.30 నిలకు మూల బొడ్డవార పరిధిలో గల మెట్ట పాలెం, లక్ష్మీ పురం, గాదెలోవ, చిట్టెం పాడు మరియు డబ్బాగుంట గిరిజన గ్రామాల్లో 130 పేదలకుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది..

ఉదయం 10.30 గంటలకు యస్.కోటలో 56 మంది పారిశుద్యకార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది.

ఉదయం 11.30 గంటలకు యస్.కోట వైద్య ఆరోగ్య సిబ్బంది 76 మందికి పండ్లు పంపిణీ చేయుటం జరిగింది.

ఉదయం 12.00 గంటలకు యస్. కోట పోలీసు సిబ్బంది 30మందికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

యుటియఫ్ యస్.కోట ప్రధానకార్యదర్శి జి.వి.రమణ మరియు అధ్యక్షుడు సి.హెచ్.అప్పలనాయుడు మరియు జిల్లా కార్యదర్శి ఆర్ కెవివిఎస్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమం లో సుమారుగా 30 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసారు. ఎస్ కోటలో వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.

**తెర్లాం**




తెర్లాం మండలంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన సామాజిక సేవా కార్యక్రమం తెర్లాంలో అధికారికంగా ప్రారంభించారు. అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులందరిచే సామాజిక దూరం పాటిస్తూ, మండల అధికారులు యం.ఆర్.ఓ, యం.పి.డి.ఓ, యం.ఇ.ఓ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. సహకరించిన వారందరికీ ధన్యవాదాలు! ఇది నిరంతరం ప్రక్రియగా కొన్ని రోజుల పాటు పంపిణీ చేయడం జరిగింది.

**భోగాపురం**



ఏప్రిల్ 25న భోగాపురం యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో భోగాపురంలో రెండవ విడత 60మంది కడు పేదవాళ్లకు ఒక్కక్కరికి

రూ. 400 విలువైన నిత్యవసర సరుకుల కిట్ లను పంపిణి చేయడం జరిగింది. ప్రతి లబ్దిదారుల చేతులను శానిటైజర్ ద్వారా రెండు చేతులను శుభ్ర పరచి, ప్రతి వ్యక్తికి మాస్క్ లను పంచి వాటిని ధరింప చేయించి, వ్యక్తి గత పరిశుభ్రత గురించి అవగాహన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమమునకు జిల్లా కార్యదర్శి ప్రసాదరావు, మండల ప్రధానకార్యదర్శి ఈ రాములప్పుడు, అధ్యక్షుడు పి.చంద్రశేఖర్, పూర్వ ప్రధానకార్యదర్శ మరియు గౌరవాధ్యక్షులు ఏ వైకుంఠరావు, వి.వి.ఎస్ మూర్తి, కోట శ్రీనువాసరావు, శ్రీనివాసరావు, కాశీ రాజు, వైకుంఠపానీ, దుర్గా ప్రసాద్, సూరిబాబు, రాజశేఖర్, సూర్యరావు, శివప్రసాద్, రామ చంద్రరావు పాల్గొన్నారు.

**బొబ్బిలి**



అనూహ్యంగా విరుచుకుపడి, తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ, అంతులేని ఆవేదన కలిగిస్తోన్న కరోనా వ్యాప్తిని కట్టడి చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం హఠాత్తుగా లాక్ డౌన్ నిర్ణయం తీసుకుంది. ఈ కారణంగా ఉపాధి కోల్పోయి ఆకలి బాధతో రోడ్డున పడ్డ దినసరి కూలీలకు చేయూత నిచ్చే ఉద్దేశ్యంతో తమ వంతు చిరు సాయం చేసే కార్యక్రమం తమ భుజాన వేసుకుంది మన ఉపాధ్యాయ లోకం.

అక్షరం రాని బుర్రకు తెలుస్తుంది చదువు విలువ, ఆకలితో ఉన్న పొట్టకు తెలుస్తుంది ఆకలి బాధ, సామాజిక స్పృహలో, సేవలో ఉండే కిక్కు బాగా తెలిసేది ఉపాధ్యాయ లోకానికి అందులో తొలి అడుగు మాదే అంటూ ముందుకు వచ్చేది యుటియఫ్, అనుక్షణం దన్నుగా నిలిచే యుటియఫ్ సభ్యులు, కార్యవర్గం.

నరనరాన సామాజిక స్పృహను నింపుకొని యుటియఫ్ సంఘం జిల్లా, డివిజన్ స్థాయిలో చందాలుపోగు చేసుకుని ఉపాధి కోల్పోయిన వారికి వివిధ రకాల సహాయ కార్యక్రమాలు చేస్తూ ఉంటే.. దానితో స్ఫూర్తి పొందిన బొబ్బిలి పట్టణ శాఖ కాస్త భిన్నంగా పట్టణ పరిధిలో ఉపాధ్యాయుల నుంచి చందాలు సేకరించి ఆయా పట్టణ పరిధిలోని పేదలకు వితరణ చేసే ఉద్దేశ్యంతో అడుగు ముందుకు వేసి ఒక పిలుపునిచ్చింది. పిలుపును సాదరంగా ఆహ్వానించిన బొబ్బిలి పట్టణ ఉపాధ్యాయ మిత్రులు నిమిషాల వ్యవధిలోనే స్పందించి పెద్దయెత్తున తమ సహాయ సహకారాలు అందించారు.

ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ ఊపుతో కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు రెట్టించిన ఉత్సాహంతో పని చేశారు. సరుకులు కొనుగోలు, ప్యాకింగ్, సరఫరా స్థానాలకు చేర్చడం విషయంలో మెరికల్లా పనిచేసి కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి తమవంతు పాత్ర పోషించారు.

పోలీసు అధికారుల అనుమతి మొదలైన అధికారిక కార్యక్రమాలలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, ప్రసన్న కుమార్ మరియు ఇతర జిల్లా కేడర్ సహాయ సహకారాలు మరువలేనివి.

ఏప్రిల్ 8న రామన్నదొరవలసలో సుమారు 110 కుటుంబాలకు, ఏప్రిల్ 25న ప్రేమ్‌నగర్‌లో ఒక 50 పేద కుటుంబాలకు, ఎరుకల వీధిలో ఒక 70 పేద కుటుం బాలకు మొత్తంగా 230 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.

**గుర్ల**



యుటియఫ్ గుర్ల మండలశాఖ ఆధ్వర్యంలో కరోనా లాక్‌డౌన్ సందర్భంగా ఉపాధికోల్పోయిన, నిరుపేదలకు, గుర్ల, ఘోషాడ, గుజ్జంగివలస, మీసాలపేట గ్రామాలలో 195కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందివ్వడం జరిగింది.

నిరంతరం సేవలందిస్తున్న గుర్ల పోలీస్ స్టేషన్ సిబ్బందికి పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. గుర్ల మండల విద్యా శాఖాధికారి భాను ప్రకాష్, యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు రమేష్ పట్నాయక్, జె.ఎ.వి.ఆర్.కె.ఈశ్వరరావు, గౌరవాధ్యక్షులు మండల ఇంచార్జి, ఎ.సత్య శ్రీనివాసు,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మద్దిల రాజు,మండల బాధ్యులు జి.వి.రమణ,పి.మధు,గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ ,రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు లు ఇతర కార్యకర్తలు డి.ఆర్. ప్రసాద్,జయరాం ,బాబు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు

ఏప్రిల్ 27న విజయనగరం నగరపాలక సంస్థ ఉపాధ్యాయులు అందరి సహకారంతో యుటియఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వైస్సార్ కాలనీ ప్రదీప్ నగర్ దగ్గర 35 కుటుంబాలకు పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, ప్రధానకార్యదర్శి జెఏవిఆర్‌కె ఈశ్వర్, మున్సిపల్ స్కూల్ సూపర్వైజర్ పి.పైడితల్లి నాయుడు పట్టణ శాఖ అధ్యక్షులు పల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పొట్టా శ్రీనివాస రావు, గౌరవాధ్యక్షులు టి.శ్రీనివాసరావు, మీడియా ఇంఛార్జి సవితాన సంతోష్ కుమార్, సహా అధ్యక్షులు కె.ఎస్.ఏ.నాయుడు మరియు పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు, జె.ఈశ్వర రావు, ఎస్.వెంకట రావు, పాల్గొన్నారు.

యుటియఫ్ విజయనగరం పట్టణ శాఖ కరోనా లాక్డౌన్‌లో నిరుపేదల సహాయార్థం విరాళాలు సేకరణకై ఇచ్చిన పిలుపు మేరకు గౌరవ ఉపాధ్యాయులు/ఉపాధ్యాయినిలు మరియు ఉపాధ్యాయ మిత్రుల పిల్లలు సుమారుగా రూ. 1,00,000/-లు అందించారు.

ఏప్రిల్ 27న విజయనగరం నగరపాలక సంస్థ ఉపాధ్యాయులు అందరి సహకారంతో యుటియఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, ప్రధానకార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వర్ గారు ..మున్సిపల్ స్కూల్ సూపర్వైజర్ పి.పైడితల్లి నాయుడు పట్టణ శాఖ అధ్యక్షులు పల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పొట్టా శ్రీనివాసరావు, కోశాధికారి రాజయ్య,గౌరవ అధ్యక్షులు టి.శ్రీనివాస రావు ,మీడియా ఇంఛార్జి సవితాన సంతోష్ కుమార్, సహా అధ్యక్షులు కె.ఎస్.ఏ.నాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.సూర్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ పిళ్లా శ్రీనివాసరావు మరియు పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు పి.వేణుగోపాల్, జె.ఈశ్వర రావు, ఎస్.వెంకట రావు, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాలనీ, నందిగుడ్డి, ఫూల్ బాగ్ గురజాడ స్కూల్ దగ్గర, కంటోన్మెంట్ బ్యాంక్ ఏరియా, పైడిమాంబ కాలనీ ఎల్‌బిజి కాలనీ, కొత్తపేట గొల్ల వీధి, రైల్వేస్టేషన్ పైడితల్లి అమ్మవారి కోవెల దగ్గర అన్ని ప్రాంతాలలో మొత్తం 305 కుటుంబాలకు అందజేయడం జరిగింది.



ఏప్రిల్ 29న విజయనగరం నగరపాలక సంస్థ ఉపాధ్యాయులు సహకారంతో యుటియఫ్ విజయనగరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఫైర్ ఆఫీసు వద్ద గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో 40 మంది నిరాశ్రయులకు అవసరమగు రూ.2850/- విలువైన సబ్బులు, వాషింగ్ పౌడర్స్‌తో పాటుగా బిస్కెట్ ప్యాకెట్లు, అరటి పళ్ళు, మామిడి పండ్లు అందజేయడమైనది.



ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొట్టా శ్రీనివాసరావు, అధ్యక్షుడుపల్లి శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, మీడియా ఇంఛార్జి సవితాన సంతోష్ కుమార్ కె.ఎస్.ఎ.నాయుడు ఎ.సూర్యనారాయణఎం.గౌరి శంకర్, జొన్నాడ ఈశ్వర రవు పాల్గొన్నారు.

**బొండపల్లి**



కరోనా బాధితుల సహాయార్థం మూల పాడు, చీడి పాలెం, పాత పనసల పాడు, కొత్త పనసల పాడు, వెదురు వాడ గ్రామాల్లో 300 కుటుంబాలకు పైగా నిత్యావసర సరుకులు పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ సేవా కార్యక్రమము లో పాల్గొన్న ఉపాధ్యాయులు, జెఏవిఆర్‌కె ఈశ్వరరావు, రమేష్ చంద్ర పట్నాయక్, రాఘువ, వాసుదేవరావు, కోటేశ్వరరావు, అప్పారావు, సన్యాసిరావు, మహేష్ గంగాధర్ రాజు, శీనివాస మోహన్, రామ చంద్రుడు, శ్రీను, శ్రీను, సత్యనారాయణ, బి.సత్యనారాయణ, గురునాథ్‌జి, వెంకట్రావు, గోపాలరావుజి, మహేష్, తవిటన్న దొర, మురళి, రాము, చక్రి పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బొండపల్లి ఉపాధ్యాయులుకు బొండపల్లి యుటియఫ్ శాఖ తరుపున ధన్యవాదాలు.

**జోగిందోరవలస**




పచ్చని ప్రకృతి నడుమ ప్రశాంత వాతావరణంలో గిరిజన గ్రామమైన జోగిందోరవలసలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా పనిచేస్తున్న యుటియఫ్ జెండాను రాష్ట్ర నాయకులు కె.విజయ గౌరి ఆవిష్కరించారు. అనంతరం జోగిందోరవలస, కర్రెందొరవలస గ్రామాలలో 80 కుటుంబాలకు డ్రై రేషన్ మరియు కూరగాయలను అందచేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయ గౌరి, ప్రసన్న కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ స్వామి నాయుడు, జిల్లా కార్యదర్శి కేశవరావు,జిల్లా నాయకులు మధుసూదనరావు, సత్యనారాయణ, మండల నాయకులు వెంకటరావు,పాఠశాల ఉపాధ్యాయులు సింహాచలం పాల్గొన్నారు.

## గంట్యాడ




గంట్యాడ మండల శాఖ ఆధ్వర్యంలో గంట్యాడ మండలంలో గల గంట్యాడ, లక్కిడాం, కె.వెలగాడ,బోనంగి, బుడతనాపల్లి గ్రామాల్లో గల నిరుపేదలైన %హాజ,నా% కి సంబంధించిన 350 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చెయ్యడం జరిగిందిలి

అదే విధంగా స్థానిక గంట్యాడ పోలీసు స్టేషన్ లో పనిచేయుచున్న 30 మంది పోలీసులకు పండ్లను పంపిణీ చేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం గంట్యాడ ఎస్‌సి కాలనీలో ఎంఇఓ జి. విజయలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గణేష్, జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గంగాధర్, సత్యనారాయణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 30న ఎల్ కోట మండలం అధ్యక్షురాలు అయిన బి దేముడమ్మ విశాఖపట్నంలో నాడ్ దగ్గర ఏపిఎస్ఇబి కాలనీలో గల 25 నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల వస్తువులు అందివ్వడం జరిగింది.



కరోనా మూలంగా లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులయిన 100 కుటుంబాలకు యుటియఫ్ విజయనగరం మండలశాఖ ఆధ్వర్యంలో రూ.25,000/-లు విలువ గల నిత్యావసర వస్తువులు దాసన్నపేట ఏరియాలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి.వి.బి.ఆర్. సిహెచ్ రాజు, జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్రపట్నాయక్, ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు, రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ సిహెచ్.రాము, జిల్లా కార్యదర్శులు క్రిష్ణంనాయుడు, ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.రాజారావు, విజయనగరం మండల ప్రధానకార్యదర్శి పల్లి రామక్రిష్ణ, కోశాధికారి పోలి నాయుడు, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యకర్తలు నిర్మల, క్రిష్ణవేణి, సూరప్పడు, ఆర్.వెంకటరావు, బంగార్రాజు, గణపతిరావు లు పాల్గొన్నారు.

## డెంకాడ



డెంకాడ మండలంలో యుటియఫ్ మండల శాఖ పిలుపు మేరకు 70 మంది ఉపాధ్యాయులు ఆర్థిక సహకారంతో రూ.40,000/-లతో కరోనా నిధిని సమకూర్చడమైనది. వాటితో మొదటి విడతగా రూ.25,000/-లు మా మండలంలో గల 3 గ్రామాలలో ఉన్న 120 కుటుంబాలకు మరియు మండలంలో గల అన్ని ఆఫీస్‌లలో పని చేయుచున్న వర్కర్స్ సుమారుగా 15 మందికి వారం రోజులు వినియోగించుకునే విధంగా డ్రై రేషన్ పంపిణీచేయడమైనది. ఆలాగే మండలంలో గల పోలీస్ స్టేషన్ లో పనిచేయుచున్న 35 మంది పోలీస్‌లకు కరోనా సేవలను ప్రశంసిస్తూ 3 రకాల పండ్లను అందజేయడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.రమేష్, ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి సూర్యారావు, డెంకాడ మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు చంద్రరావు, శోభన్ బాబు మరియు మండల నాయకులు ఆదినారాయణ, రాజు, సత్యం, నిర్మల, శశికళ, రోజా రమని, మహేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాసరావు అప్పలనరసమ్మ, సియోనా, నరసింహమూర్తి, జయరాం, అప్పలస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడతగా డెంకాడ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్వచ్ఛంధంగా ఇచ్చిన విరాళములతో డెంకాడ మండలంలో గల మోపాడ, డెంకాడ పిహెచ్‌సి పరిధిలో ఉన్న అందరు ఏఎన్‌యంలు, ఆశా కార్యకర్తలు అందరికి కరోనా కష్ట కాలంలో వారి సేవలను ప్రశంసిస్తూ స్థానిక శాసన సభ్యులు శ్రీ బడ్డుకొండ అప్పలనాయుడు మరియు పిహెచ్‌సి డాక్టర్స్ ద్వారా 90 గొడుగులు, పండ్లు అందజేయడమైనది.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూర్యారావు, మండల అధ్యక్షులు చంద్రరావు, ప్రధానకార్యదర్శి శోభన్ బాబు మరియు మండల నాయకులు రాజు, ఆదినారాయణ, నిర్మల అప్పలస్వామి, నరసింహమూర్తి, శ్రీనివాసరావు, కృష్ణ, ఉమాదేవి పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# అంబేడ్కర్ - మే డే ఉత్సవాలు

### డెంకాడ అంబేడ్కర్

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీమోహన్, జిల్లా కార్యదర్శి కె మురళి కొమరాడ, గరుగుబిల్లి మండల ప్రధాన కార్యదర్శులు హేమ సుందర్, వి కిరణ్ కొమరాడ మండలం సహాధ్యక్షురాలు బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### దత్తిరాజేరు అంబేడ్కర్



యుటియఫ్ దత్తిరాజేరు మండల శాఖ ఆధ్వర్యంలో దత్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకి జిల్లా కోశాధికారి చింత భాస్కరరావు మరియు మండల ప్రధానకార్యదర్శి పి రాంప్రసాద్‌లు పూలమాల వేసి నివాళులర్పించి డా॥.బిఆర్. అంబేద్కర్ 129వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక స్పృహతో యుటియఫ్ నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాలు వివరించి, ప్రతి యుటియఫ్ కార్యకర్త అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కె.అప్పారావు, పి.రామునాయుడు, జి.వెంకటరావు, యం.చంద్రరావు, కె.వెంకట రమణ, బి.రాము, ఉపాధ్యాయులు యస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం అంబేడ్కర్



విజయనగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల మన యుటియఫ్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యుటియఫ్ విజయనగరం జిల్లా శాఖ నివాళులు అర్పించింది.లి

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా నాయకత్వం మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క యుటియఫ్ కార్యకర్త కృషి చెయ్యాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

### విజయనగరం మే డే



మేడే సందర్భంగా ఈ రోజు విజయనగరంలో గల యుటియఫ్ జిల్లా కార్యాలయం వద్ద యుటియఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగం ఈ జెండా అని కార్మికుల పని గంటలకు ప్రతీకగా నిలిచిన ఈ రోజు చారిత్రాత్మకమైనదని గుర్తుచేసారు.లి

అదేవిధంగా ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కరోనాతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు యుటియఫ్ అపన్నహస్తాలు అందిస్తుందని జిల్లా మొత్తంగా రూ. 12,50,000/-లు విలువ చేసే నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని సామాజిక స్పృహలో భాగంగా పేదలకు కష్టాలు ఎదురైనప్పుడు యుటియఫ్ బాసటగా నిలుస్తోంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శులు క్రిష్ణంనాయుడు, కుసుమన్న, ఉమామహేశ్వరరావు, ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.రాజారావు, జి.వి.ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మీసాల రవి, పల్లి రామక్రిష్ణ, కిల్లాడ అప్పారావు, నిర్మల పాల్గొన్నారు.

### పార్వతీపురంలో మే డే



యుటియఫ్ పార్వతీపురంలో మేడే ఉత్సవాల దృశ్యామలిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శులు కె మురళి, నీరసం శ్రీను మరియు పార్వతీపురం, గరుగుబిల్లి, కోమరడా శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జోగిందోరవలసలో మే డే



పచ్చని ప్రకృతి నడుమ ప్రశాంత వాతావరణంలో గిరిజన గ్రామమైన జోగిందోరవలసలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా పనిచేస్తున్న యుటియఫ్ జెండాను రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు ప్రసన్న కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ స్వామి నాయుడు,జిల్లా కార్యదర్శి కేశవరావు,జిల్లా నాయకులు మధుసూదనరావు, సత్య నారాయణ, మండల నాయకులు వెంకటరావు, పాఠాశాల ఉపాధ్యాయులు సింహాచలం పాల్గొన్నారు.

## గజపతినగరంలో మే డే




అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా యుటియఫ్ గజపతినగరం ప్రాంతీయ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ యుటియఫ్ జిల్లా కోశాధికారి చింతా భాస్కర్ రావు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐక్యంగా పోరాడి కర్షక, కార్మిక, ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కరోనా సంక్షోభ సమయంలో అత్యవసర సేవలు అందిస్తున్న వారికి ధన్యవాదములు తెలియజేస్తూ, ఎవరు స్థాయిలో వారు చేయగలిగిన సాయం అందిస్తూ, అందరూ కలిసి కరోనాను జయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, బంగార్రాజు, జి. పైడిరాజు, రవికుమార్, ఈశ్వరరావు, హరిబాబు పాల్గొన్నారు.

## గరివిడిలో మే డే



యుటియఫ్ గరివిడి మండల శాఖ ఆధ్వర్యంలో కొండపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మే డే సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాసు, మండల శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజయనగరంలో డాచూరి



విజయనగరంలో మన యుటియఫ్ వ్యవస్థాపకులు కామ్రేడ్ డి.రామిరెడ్డిగారి 4వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామిరెడ్డి గారు అత్యంత క్రమశిక్షణతో సంఘం అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేసారని, యుటియఫ్ కార్యకర్తలనే తమ పిల్లలుగా భావించి తన మొత్తం ఆస్తిని తాను నివసించే ఇంటిని సైతం సంఘానికి అంకితం ఇచ్చిన త్యాగజీవి అని కొనియాడారు. నేటి తరం యుటియఫ్ కార్యకర్తలుగా అత్యంత క్రమశిక్షణతో యుటియఫ్ పిలుపులను అందుకొని నీతి, నిజాయితీగా పనిచేస్తూ వ్యక్తిగతమైన స్వార్థం లేకుండా సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించడమే మనం రామిరెడ్డి గారికి ఇచ్చిన నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము జిల్లా అధ్యక్షులు జె.రమేష్ చంద్ర పట్నాయక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, విజయనగరం ఎంఇఓ రాజు, జిల్లా కార్యదర్శులు క్రిష్ణంనాయుడు, ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.రాజారావు, విజయనగరం మండల ప్రధానకార్యదర్శి పల్లి శ్రీనివాసరావు, కార్యకర్తలు పోలినాయుడు, నిర్మల, క్రిష్ణవేణి, సూరప్పడు, రాజేష్, వెంకటరావు, బంగార్రాజు, గణపతిరావులు పాల్గొన్నారు.